

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,22 జనవరి 2026

8 పేజీలు


## సీఎంఆర్‌ఫ్‌తో
# బాధిత కుటుంబాలకు ఆసరా

**- చెక్కులు అందజేసిన మంత్రి పార్ధసారథి**

**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాల వారికి ఆసరా లభిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్ధసారథిఅన్నారు.చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన చింతలపాటి విజయలక్ష్మి కి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రూ.2,01,460 రూపాయల విలువైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంత్రి కొలుసు పార్ధసారథి అందించారు. ఈసందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు,కార్యదర్శితెల్లూరి శేఖర్ పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా
# గంగానమ్మ జాతర

**- ఏలూరు తరలివచ్చే బంధువుల కోసం ఇళ్లల్లో ప్రత్యేక ఏర్పాట్లు -నాటు కోడికి... ట్రైమొచ్చింది !**

**- పెట్ట..వెయ్యిపై మాటే - అదే పుంజు అయితే రెండున్నర వేలు**

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** "నాటు కోడి కావాలి ఎంత? పెట్ట అయితే పదిహేను వందలు.... పుంజు అయితే 2వేల అయిదు వందలు..తగ్గేది లేదంటున్న అమ్మకందారులు.ఆమ్మో ఇంతధరా,సంక్రాంతి తరువాత కూడా నా..కొనుగోలు దారులు విస్మయం. ఇదంతా..ఏలూరులో జరుగుతున్న గంగానమ్మ జాతర ఎఫెక్ట్.సంక్రాంతి పండుగ అట్టహసంగా ముగిసింది. కానీనాటు కోడిధరలు అందరిని షాక్‌కి గురి చేస్తున్నాయి. దసరా మూసిన తర్వాత ఏలూరు నగరంలో గంగానమ్మ జాతర ప్రారంభమైంది. ఏడేళ్ల తర్వాత ఈ జాతరను నగరం నలు దిక్కులో ఘనంగా నిర్వహిస్తున్నారు. తూర్పు వీధి పడమర వీధి దక్షిణపు వీధి పవర్ పేట తంగేళ్లమూడి ఆదివారపు పేట ప్రాంతాల్లో గంగానమ్మ జాతరకు వీలుగా ఏర్పాటులు చేస్తున్నారు. వాస్తవానికి ఈ జాతర ప్రారంభమైన దగ్గర నుంచి వచ్చే నెల రెండుతో ముగియనుంది. ఈ మధ్యకాలంలో గంగానమ్మ జాతర ప్రారంభమైందంటే ఏలూరు నగర పరిధిలో ఎక్కడ వివాహ వేడుకలు గాని, గృహప్రవేశాలుగాని,ఇతరపూజలు పునస్కారాలు గాని జరగడానికి వీలులేదని పాత సంప్రదాయం. దీనికి అనుకూలంగానే స్థానికులు ఈపద్ధతిని పాటిస్తూ వచ్చారు.వివాహాలతో పాటుఇతర ఫంక్షన్లను





వాయిదా వేశారు ప్రత్యేకించి జాతర జరిగే పరిధిలో రోజూ మహిళలు గంగానమ్మకు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తూ వచ్చారు.ఏడేళ్లతర్వాత గంగానమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలోస్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.అవసరమైన మేరకు ఏర్పాటులో సలహాలు జారీచేస్తునేవచ్చారు. ప్రత్యేకించి జాతర వ్యవహారం ఖర్చుతో కూడుకున్నది కావడంతో తన వంతు సహాయంగా

- తరువాయి 2లో..

## ప.గో.జిల్లాకు అమరజీవి
# జలధార పథకానికి రూ.1400 కోట్లు

**- ప్రజలకు తాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించేందుకు అమరజీవి జలధార పథకం కిందరూ.1400కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో బుధవారం జిల్లాలో పథకం అమలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, ఏజెన్సీల ప్రతినిధులతో

- తరువాయి 2లో..



## భూ వివాదంలో
# ఇద్దరు మహిళల హత్య

**కేసు సమగ్రంగా దర్యాప్తు : అడిషనల్ ఎస్పీ సూర్య చంద్రరావు**









**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం దళితవాడలో మంగళవారం రాత్రి జరిగిన జంట హత్యల కేసును సమర్ధవంతంగా, సమగ్రంగా, అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి,ముద్దాయిలను కఠినంగా శిక్షిస్తామని జిల్లా అడిషనల్ ఎస్పి నక్కా సూర్యచంద్ర రావు తెలిపారు. బుధవారం ఆయన హత్యలు జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు.అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మృతురాలి జిలుగులమ్మ కుమార్తెలు ధనలక్ష్మి,ఉషారాణిల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రాత్రిజరిగినహత్య సంఘటనను ఆయనమీడియాకుతెలిపారు.మృతుల కుటుంబానికి,హంతకుడు ముప్పిడి వివేక్ కుటుంబానికి గత కొంతకాలంగా వారసత్వభూమితగాదాలు ఉందన్నారు. కోర్టుద్వారా ఆర్డర్ కూడా తెచ్చుకొన్నదని తెలిపారు. రాత్రి మృతురాలు జిలుగులమ్మ బావ కుమార్తె ఒకరు తన భర్తపై స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్ళి తన భర్త తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసి ఇంటికి వచ్చిందన్నారు. ఆసమయంలో తనఇంటి ముందు చేతబడికి ఉపయోగించే నిమ్మకాయలు, మిరపకాయలు ఉండటం చూసిఆమె ఆందోళన చెందటం జరిగిందని వివరించారు. ఆ సమయంలో ఇంటిలోన ఉన్న అంతకుడు ముప్పిడి వివేక్ గొడ్డలితో మేనత్త వరసైన జిలుగులమ్మ, ఆమె తల్లి ముప్పిడి చుక్కమ్మలను దారుణంగా

- తరువాయి 2లో..

# ఏజెన్సీ ప్రాంతంలో పులి కలకలం

**- చెట్ల పొదల్లో పడుకుందంటున్న స్థానికులు - భయాందోళనలో గ్రామస్తులు**







**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి అడుగులు కలకలం రేపాయి.బ్యారన్ పొగాకు తోటలో నుండి వెళ్లిందని తెలిసిన వెంటనే స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మండలంలోని పందిరిమామిడిగూడెం గ్రామానికి చెందిన బొల్లి రవీంద్ర అతని సోదరుడు బుధవారం ఉదయం 7 గంటల సమయంలో ఇద్దరూ చెరోకటి తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్నట్లు తెలిపారు. రవీంద్ర కల్లు గీస్తూ కిందకి చూడగా పొగాకుబ్యారన్ తోటలో నుండి పెద్దపులి వెళుతుండడం చూసినట్లు తెలిపారు. దగ్గరలోనే మరో తాడిచెట్టుపై ఉన్నతనఅన్నను గట్టిగా పిలిచి చెప్పగా పులివెనక్కి తిరిగిగట్టిగా గాండ్రించినట్లు తెలియజేశారు. చెట్టు పైనుండి చూస్తుండగానే గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే రోడ్డు దాటుతుందని చెప్పారు. అదే రోడ్డులో అప్పుడే కారులో వెళుతున్న వారు పెద్దపులిని చూసిఆగిపోయినట్లు చెబుతున్నారు. స్థానికంగా ఉన్న ఒక స్కూలు వెనుక నుండి ఇనుమూరు,గొట్టాలరేవు,చింత కొండ,కొర్సవారి గూడెం గ్రామాల సమీపమంతా అటవీ ప్రాంతంతో నిండి ఉందని పులి ఆ సమీపంలోనే ఉండవచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం అటవీ శాఖ అధికారి దుర్గా కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపులి పాదముద్రలను పరిశీలించి అవి పెద్దపులివిగా నిర్ధారించారు. లిక్విడ్ వేశామని, అది ఆరేసరికి సుమారు ఐదు గంటలు సమయం పడుతుందని,ఆరిన తరువాత పులి పాదాలు కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇనుమూరు గ్రామ సమీపంలోని సాయంత్రం 6 గంటల సమయంలో చెట్ల మధ్యలో పడుకొని

- తరువాయి 2లో..

# అత్యంత వైభవంగా గంగానమ్మ జాతర

**మొదటిపేజి తరువాయి**

నాలుగు లక్షలను ఆయా జాతరకమిటీలకు అందించారు.ఎక్కడలోటు లేకుండా జాగ్రత్త తీసుకోవాల్సిందిగా నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర ముగింపుకు వస్తున్న ప్రపంచంలో నేపథ్యంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆది మహాలక్ష్మి గంగానమ్మ వినుకొండ అంకమ్మ పోతురాజు బాబు లకు నిత్యం వేలాది మంది మహిళలు పూజలు నిర్వహించారు. గంగానమ్మవారిని వీధుల్లో ఘటాల రూపంలో ప్రదర్శించారు. పాత సాంప్రదాయాల ప్రకారం ఎక్కడికక్కడ వీధులకు వస్తున్నా గంగానమ్మ వారిని భక్తి శ్రద్ధలతో స్థానికులు పూజ నిర్వహించారు.

**– ఇప్పుడేం జరగబోతుంది అంటే ? –**

ఈనెల 26న తూర్పు వీధి తూర్పు వీధి గంగానమ్మ ను ఏలూరు నగరంలో పెద్ద ఎత్తున జాతర ప్రదర్శన నిర్వహిస్తారు దీనికి సంబంధించి ఇప్పటికే నగరంలో ఎలాంటి బందోబస్తు నిర్వహించాలి,ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి, జాతర ప్రశాంతంగా సాగేలా, స్థానికులు, పోలీసులు పరస్పరం సహకరించుకునేలా ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక సూచనలు జారీ చేశారు. అలాగే పడమర వీధి గంగానమ్మ జాతర ఫిబ్రవరి రెండో తేదీన జరగనుంది దీంతో ఏలూరు నగరంలో గత కొన్ని రోజులుగా సాగిన గంగానమ్మ జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ రెండింటితో పాటు మిగతా జాతర కమిటీలు ఇప్పటికీ ప్రదర్శన జరిగే రూట్ మ్యాప్ ను ప్రకటించాయి జాతర ముగింపు సందర్భంగా కొర్ర బండ్లను ఇప్పటికే సిద్ధం చేశారు.అత్యంత సాంప్రదాయబద్ధంగా వీటిని రూపొందించి జాతర జరిగే నాడు ఊరేగింపు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశారు. ఏలూరు నగరంలో గంగానమ్మ జాతర సందర్భంగా వీటి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరానున్నారు.

– కోడికి భలే డిమాండ్ –

గంగానమ్మ జాతర ఉత్సవాలు ముగింపు నాడు నగర పరిధిలో ఎవరు అంతట వారు మొక్కులు చెల్లిస్తారు. ప్రత్యేకించి ఆరోజు బంధుమిత్రులను ఇంటికి ఆహ్వానించి సంబరాలు చేస్తారు. నాటుకోడి, గొర్రెలు, మేకలను కూడా అమ్మవారికి సమర్పిస్తారు. దీంతో నాటు కోళ్లకు భారీ డిమాండ్ పెరిగింది. ఎన్నడూ లేని విధంగా ధరలు ఆకాశానికంటేలా నాటుకోడి పుంజు ఒక్కింటికి 2వేల నుంచి 2వేల 500 వరకు ధర పలుకుతుంది.అదే పెట్ట అయితే ఏకంగా 1500 రూపాయలు ధర పలుకుతుంది. సాధారణంగా ప్రతి ఆదివారం, బుధవారం నాటుకోడి పెట్ట 550 నుంచి 650 రూపాయలు లోపే ఉంటుంది.అదే కొంచెం పెరిగిన నాటు పుంజు అయితే వెయ్యి రూపాయలు పై పడే ధర. ఇప్పుడు ఏలూరులో జరుగుతున్న జాతర సందర్భంగా నాటుకోడికి భారీ డిమాండ్ వచ్చింది. దీని దృష్టిలో పెట్టుకొని కొందరైతే ఏలూరు కు దగ్గరలో ఉన్న పల్లెలకు వెళ్లి నాటుకోడిని జాతరకు తెచ్చుకుంటున్నారు. మరికొందరు రిజర్వు చేసుకుంటున్నారు. అయినప్పటికీ వేల నాటు కోళ్లు జాతరకు అవసరం కాబట్టి దీనికి అనుగుణంగా జిల్లా నలుగు దిక్కుల నుంచి ఈ నెల 25 తేదీ, ఫిబ్రవరి ఒకటో తేదీన అందుబాటులో ఉంచిన మార్కెట్లకు నాటు కోళ్లు తరలిస్తున్నారు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డి గూడెం మండలం చక్రదేవరపల్లి పంచాయతీ పరిధిలోని కొంగువారి గూడెం వద్ద గల ఎర్ర కాలువ జలాశయం నందు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబ రాల్లో భాగంగా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ నందు వాటర్ స్పోర్ట్స్ శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ట్రోఫీలో 1000 మీటర్లు, 500 మీటర్ల డ్రాగన్ పడవ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈట్రోఫీలో ప్రథమ స్థానంలో గెలుపొం దటంతో పాటు,రూ.2లక్షల నగదు బహుమతి పొందారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావుచే ట్రోఫీని అందుకోవటంపై వాటర్ స్పోర్ట్స్ కోచ్ లు రాజేష్, మూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కోచ్‌లు రాజేష్, మూర్తి మీడియాతో మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా స్పోర్ట్స్ అకాడమీ భవన నిర్మాణం ముందుకు సాగటం లేదన్నారు. ఈ భవనాన్ని నిర్మించి, విద్యార్థులకు కావలసిన వసతులు సమకూరిస్తే, మరింత స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. డ్రాగన్ పడవ పోటి, కోయా కింగ్, కోనో వింగ్, రోయింగ్ విభాగాలలో సైతం విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. చక్రదేవరపల్లి ఎల?సి ఏజెంట్ అంజిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు సమకూర్చితే వాటర్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పరమాత్మ, సంతోష్, జాను, అఖిల్, పవన్ ప్రసాద్ తదితరులు విద్యార్థులు మాట్లాడుతూ తమ కోచ్‌లు రాజేష్, మూర్తి తమ నుంచి ఏమి ఆశించకుండా వాటర్ స్పోర్ట్స్ నందు చక్కని తర్ఫీదు ఇస్తున్నారని, ఇలాగే ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయిలో కూడా రాణించగలమన్నారు. కోచ్ లు విద్యార్థులను అభినందించారు.

# టి.నర్సాపురం టిడిపిలో మరోసారి బహిర్గతమైన వర్గ పోరు!

**– ఇప్పటికైనా క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే పార్టీకి భారీ నష్టం?**

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు మరోసారి బహిర్గతమైంది.మండల తెలుగుదేశం పార్టీ కమిటీ నియామక విషయంలో ఇరువర్గాలు పట్టుదలకు పోవడంతో ఎవరికి వారే యమున తీరే అన్న విధంగా పార్టీ నష్టపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.టీ.నర్సాపురం మండల పార్టీ కమిటీ నియామకం కోసం ఇటీవల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా నియమించిన నాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పార్టీ సమావేశాన్ని బుధవారం టీ నర్సాపురం విజయలక్ష్మి థియేటర్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు మాత్రమే వచ్చారు.ఎక్కువ శాతం మంది గైర్హాజర్ అయ్యారని చెప్పుకోవచ్చు కొద్దిమంది తోనే మండల పార్టీ సమావేశాన్ని కొనసాగించారు. మండలంలో 15 గ్రామ కమిటీలు ఉండగా అందులో కొన్ని గ్రామ కమిటీల వారు మాత్రమే పాల్గొన్నారు.అనుకున్న విధంగా సభ నిర్వహించకపోతే వచ్చిన వారితో ఇబ్బంది కలిగే అవకాశం ఉందని యధావిధిగా కార్యక్రమం నిర్వహించారు.ఐవిఆరచవతీతీచస్ ద్వారా ఎంపిక చేయబడి మండల పార్టీ అధ్యక్షునిగా నియమించబడ్డ నాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీ కొంతమంది సభ్యులు ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం సైతం చేయించారు. మిగిలిన కమిటీ సభ్యులను కూడా రెండు రోజుల్లో ప్రకటిస్తామని సభలో తెలిపారు.దీన్నిబట్టి ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా పార్టీ ఉన్నట్లు తెలుస్తుంది.మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎంపిక విషయంలో పార్టీ పెద్దలకు సైతం తలనొప్పిగా తయారైంది.మండల అధ్యక్షుని ఎంపిక కోసం ఐవిఆరచవతీతీచస్ సర్వే రెండుసార్లు నిర్వహించారు అంటే మండలంలో పార్టీ పరిస్థితి ఏంటో స్పష్టమవుతుంది. నాయకులు బుధవారం చాలామంది సభకు హాజరు కాలేదు. కాబట్టి మరొకసారి సభ నిర్వహిస్తారు అనే ఉద్దేశంతో కొంతమంది నాయకులు ఉన్నారు.అదేమిలే అనుకున్న విధంగా సభ నిర్వహించాలని,ప్రమాణ స్వీకారం చేయించాలని, ఎవరికోసం వేచి చూడకుండా పట్టుదలతో చేశారని బహిరంగనే చెప్పుకుంటున్నారు. కాగా తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు అనే విషయం ఈ మండలంలో 2014 ముందు నుంచే ఉందని చెప్పువచ్చు. ఎంతమంది పెద్దలు మారినా ఈ పంచాయతీ తేలదు. పోలవరం నియోజకవర్గంలో నుంచి తెలుగుదేశం పార్టీ నుంచి చాలామంది అభిమానులు వేరే పార్టీలో చేరిన సందర్భం కూడా ఉందని చెప్పువచ్చు.

ఇప్పటికీ కొంతమంది బయటకు చెప్పుకోలేక తెలుగుదేశం పార్టీపై గల అభిమానంతో, ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో ఇంకా కొనసాగుతున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోటగా టీ. నర్సాపురం మండలం ఉండేదని, ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే వర్గ విభేదాలు వల్ల అభిమానులు నీరసించి పోతున్నారని నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఈ మండలం పై ఒక్కసారి దృష్టి పెట్టి క్రమశిక్షణ లేని నాయకులని తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కానీ ఈ మండలంలో వర్గ పోరు అనేది పోతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకనైనా పార్టీ పెద్దలు ఈ మండలం పై దృష్టి పెట్టి సమన్వయం చేయకపోతే స్థానిక ఎన్నికల్లో అపోజిషన్ పార్టీ అత్యధిక మెజారిటీతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కైవసం చేస్తుకుంటుందని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఈ మండలం పై దృష్టి పెట్టి తెలుగుదేశ పార్టీ కంచుకోట అనే నిరూపిస్తారో లేక వర్గ పోరు వల్ల ముంచేస్తారో వేచి చూడాల్సిందేననే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప.గో.జిల్లాకు అమరజీవి జలధార పథకానికి రూ.1400 కోట్లు

**మొదటిపేజి తరువాయి**

సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ప్రజల ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అమరజీవి జలధార పథకం పనులు చేపట్టామన్నారు. గోదావరి నది ఉన్న డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పగా, నీరు కలుషితం అవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ సురక్షితతాగునీరుఅందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో తొలి దశలో ఐదు జిల్లాలు ఈ పథకాన్ని అమలు చేయనున్నారని అందులో పశ్చిమగోదావరి జిల్లా ఒకటన్నారు. గోదావరి జలాలను పైపులైన్ ద్వారా నేరుగా ఇళ్లకు అందించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి విజ్జేశ్వరం దగ్గర 155 ఎంఎల్ డి ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్, ఇంటెక్ వెల్, ఓ హెచ్ బి ఆర్, ఫిల్టర్ బెడ్స్, సంపులు, పైప్ లైన్ వంటి నిర్మాణాలు 1000 కోట్లతో చేపడుతున్నామన్నారు. విజ్జేశ్వరం వద్ద గోదావరి నీరును తీసుకొని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా సుఖసంతోషాలుగా వండాలి అన్నదే చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ల ఆశయం అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు సురక్షిత తాగునీటిని కూడా అందించలేకపోయారన్నారు. జల జీవన పథకం కింద కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా సరిగా ఖర్చు పెట్టకపోగా రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయింది అన్నారు. డెల్టా తాగునీరు అవసరాలను గుర్తించి ముగిసిన జల జీవన గడువు 2027 వరకు పొడిగించినందుకు ప్రధాన మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంత్రి రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ వివాదంలో ఇద్దరు మహిళల హత్య

**మొదటిపేజి తరువాయి**

నరికి వేయగా, వారు ఇరువురు అక్కడికక్కడే మరణించారని తెలిపారు. ఈ జంట హత్యల కేసులో దర్యాప్తునకు ప్రత్యేక అధికారిగా చింతలపూడి సిఐ క్రాంతి కుమార్‌ను నియమించామని తెలిపారు.

గత రాత్రి నుండే ఇన్ చార్జ్ డి.ఎస్.పి రవిచంద్ర, సిఐలు ఎంవి సుభాష్, క్రాంతి కుమార్ లు దర్యాప్తు ప్రారంభించారు. మృతుల మృతదేహాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్షలు జరిగాయి. క్లూస్ టీం కూడా వచ్చి దర్యాప్తు చేశారు. జంట హత్యల నేపథ్యంలో దళితవాడ భయభ్రాంతులకు లోనయ్యింది. ఇదిలా ఉండగా హంతకుడు ముప్పిడి వివేక్‌తో సహా నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## ఏజెన్సీ ప్రాంతంలో పులి కలకలం

**మొదటిపేజి తరువాయి**

ఉండటం చూసామని గ్రామానికి చెందిన కొందరు చెబుతున్నారు. మంగళవారం రాత్రి కావిడిగుళ్ల గ్రామంలోని పందు అనే వ్యక్తికి చెందిన ఆవును తిన్నట్లు చెబుతున్నారు. కావిడిగుళ్ల గ్రామం నుండి తెల్లవారిసరికి ఇక్కడికి వచ్చినట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు రావద్దని అధికారులు సూచించారు. అత్యవసర పనైతేనే తప్ప బయటకు రావద్దని కోరుతున్నారు.

– హడలెత్తించిన పెద్దపులి –

పెద్దపులి కనిపించింది అన్న వార్త వినగానే చుట్టుపక్క గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ సమయంలో ఏం జరుగుతుందోనని బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు. రాత్రి సంగతి ఎలా ఉన్నా పగలు తిరగడానికి భయంతో వణికి పోతున్నారు.ఈ పులి ఎక్కడ నుండి వచ్చింది ఆడదా మగధ అనే ప్రశ్నలు అటవీ శాఖ అధికారుల నుండి ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. గతంలో సమీప గ్రామానికి చెందిన కొందరు పులిని చంపడం అది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అప్పట్లో కేసు నమోదు అయింది. దానికి సంబంధించి ఇంకా కోర్టు కి తిరుగుతున్నారని స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా పులిని పట్టుకొని తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# బాల్యవివాహాల నిరోధనకు అవగాహన సదస్సు





– ఉమ్మడి ప.గో.జిల్లా న్యాయ సేవాధికారి కె.రత్న ప్రసాద్

ఏలూరురురల్,మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,న్యూఢిల్లీ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం వందరోజుల పాటు నిర్వహిస్తున్న బాల్యవివాహాల నిరోధ న్యాయ విజ్ఞాన సదస్సుల్లో భాగంగా బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ చాటపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనములోని వివాహాల నిర్వహించడంవల్లబాలలకు మానసిక,శారీరక పరిపక్వత ఉండదని, తద్వారా బాలల ఆరోగ్య సమస్యలు ఏర్పడటం,అలానే వారి భవిష్యత్తుకు అవరోధాలుగా మారతాయని, బాల్య వివాహాల అరికట్టడానికి సమాజంలో ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు.బాల్యవివాహాల నిర్వహిస్తున్నట్లు ఎవరి దృష్టికైనా వచ్చిన 1098 లేదా 15100 కు తెలియచేయాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు.బాధితులకు ప్రత్యేక పునరావాసం ఏర్పాటుచేసి వారి చదువు లేదా వివిధ వృత్తుల్లో నైపుణ్యం కల్పించి వారి భవిష్యత్తుకు ప్రభుత్వాలు కృషి చేస్తాయని సూచించారు. విద్యార్థులతో బాల్యవివాహాల నిరోధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత ,పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో క్రాఫ్ ఎన్జీవో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తుల ద్వారా అధిక లాభాలు



ఉండి,మేజర్ న్యూస్ : సేంద్రియ ఉత్పత్తుల ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని ఎటిఎఆర్? డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా అన్నారు. బుధవారం ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు విక్రయశాలలను డాక్టర్ షేక్ ఎన్ మీరా, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివన్నారాయణ సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉండిలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి 30 వసంతాలు పూర్తి చేసుకుందని ఈ కేంద్రం ద్వారా రైతులకు మరిన్ని సేవలందించి రైతు అభివృద్ధికి కృషి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు కె.వి.కె లో ఏర్పాటు చేసిన బ్లాక్ సోల్డర్ ఫ్లై ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించి, ప్రకృతి వ్యవసాయంలో ముఖ్యంగా తేనె ఉత్పత్తులు ఆర్గానిక్ రైస్ దేశీయ వరి రకాల ప్రదర్శనలను వీక్షించారు. సేంద్రియ ఉత్పత్తులను ధ్రువీకరణ బ్రాండ్ పేరుతో విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.అనంతరం కెవికెలో ఏడు రోజులు పాటు నిర్వహించే శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్టేరు కె.వికే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి సహదేవరెడ్డి, ఉండి కెవికె సమన్వయకర్త డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, పలువురు శాస్త్రవేత్తలు, రైతులు యువకులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: గ్రామంలో నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని సుమారు 30 గృహాలకు ఇటీవలే శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు ని కలిసి విన్నవించగా వెంటనే ఉపాధిహామీ నిధులు 12 లక్షలతో నిధులు మంజూరు చేశారు.బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ టీడీపీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు,అందుగులరాములు, గోరంట్ల చంద్రశేఖర్,నాగు, తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా గోదావరి పుష్కరాలు



– నిర్వహించేందుకు ప్రణాళిక : డిఆర్ఓ

భీమవరం,మేజర్‌న్యూస్: రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టవలసిన అభివృద్ధి పనులకు,అవసరమైన నిధుల సమీకరణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తయారుచేసిన నివేదికలను బుధవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు ఘాట్లు అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ,విద్యుత్‌సౌకర్యాలు,వైద్య సేవలు,భద్రతా ఏర్పాట్లు, తాత్కాలిక శిబిరాలు,మరుగుదొడ్ల ఏర్పాటు వంటి అంశాలపై శాఖలవారీగా సమీక్షించారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి చేయవలసిన అభివృద్ధి పనులు, కావలసిన నిధులు సమీకరణకు ఆయా శాఖలు అందజేసిన నివేదికలను, తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల వివరాలు, అంచనా వ్యయాలు,సంబంధించి సమర్పించిన నివేదికలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని బి.శివన్నారాయణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం.రామనాథరెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు,ఆర్అండ్‌బి ఎస్.ఈ ఎన్.శ్రీనివాస్ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాస్ రావు,ఆర్డబ్ల్యూఎస్ అధికారి,విద్యుత్ శాఖ అధికారిపి.ఉషారాణి, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### వీధి కుక్కలకు వింత వ్యాధి : చర్యలు తీసుకోండి



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: వీధి కుక్కలకు వింత వ్యాధి చొకి అది ప్రాణాంతకంగా మారింది. కొన్ని వీధులలో కుక్కలకు అంటువ్యాధి సోకి భరించలేని దురదతో మరణిస్తున్నాయి. కుక్కలకు సోకిన అంటూ వ్యాధి ఏమిటో దానికి పరిష్కారం ఎవరు చూపుతారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుక్కలకు వచ్చిన వ్యాధి గాలి ద్వారా ప్రజలకు అంటుకునే ప్రమాదం ప్రమాదం ఉందని పలువురు భయాందోళన చెందుతున్నారు.ఏ వీధిలో చూసిన ఇటువంటి అంటువ్యాధి కలిగిన కుక్కలే దర్శనమిస్తున్నాయి. ఆ వ్యాధిని పలువురు "ఏనుగు గజ్జి" అని పిలుస్తున్నారు. ఇది సాధారణ వ్యాధి కాదని ప్రజలకు అంటుకునే ప్రమాదం ఉన్నదని భయాందోళన చెందుతున్నారు. ఒకవేళ ప్రజలకు చోకితే త్వరగా తగ్గే పరిస్థితి ఉండదని భయపడుతున్నారు. కుక్కలకు సోకిన ఈ వింత అంటువ్యాధిని పశు వైద్యులు గుర్తించి ఆ వ్యాధిని నిర్ధారణ చేసి సరైన వైద్యం అందించాలని కోరుతున్నారు. మనుషులకు చోకిన తర్వాత దానిని తగ్గించటం కష్టంగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు.

### పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యత : సొసైటీ చైర్మన్ 'మొరంపూడి '



చాట్రాయి, మేజర్ న్యూస్, రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, బడ్జెట్ లో తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిన్నున్నదని చనుబండ పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ మొరంపూడి శ్రీనివాస రావు పేర్కొన్నారు.బుధవారం మండలంలో చనుబండలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ను మొరంపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. రైతులకు మినరల్ మిక్చర్, నత్తలనివారణ మందులు, ఇతర మందులు, టానిక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొరంపూడి మాట్లాడుతూ చంద్ర బాబు స్వర్ణాంధ్ర – 2047 ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని పశు పోషకులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జీవనోపాధిని అందిస్తోందని, రైతులు ఈ పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కలపు వెంకటేశ్వర రావు, మారేశ్వర రావు, కొత్తగుండ్ల రమేష్, ఎల్ ఎస్ ఏ పవనకుమారి పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు - రైతులు ఆందోళనవద్దు

– వ్యవసాయ అధికారి హబీబ్ బాష



ఉంగుటూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో ఏరియా సరిపడి ఉందని, కొరత లేదని రైతు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.కె హబీబ్ బాష అన్నారు.ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామంలో బుధవారం పంట నమోదు ప్రక్రియని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు.ప్రతి ఒక్కరూ తమ పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ద్వారానే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు అవుతుందన్నారు. రైతులు అవసరానికి సరిపడా మాత్రమే యూరియా వాడకం వల్ల భూసారం తగ్గకుండా ఉంటుందని ఆయన రైతులకు కౌలు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఏడిఏ ఉషా రాజకుమారి , మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, వీఏ ఎ,రైతులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు





– మందు గుండు సామాగ్రి తయారు చేసే వారిపై చర్యలు

**భీమవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో అగ్ని ప్రమాదాల నిరోధాలకు గట్టి చర్యలు చేపట్టాలని, ఎక్కడ ముందు గుండు సామాగ్రి తయారీ జరగకూడదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అగ్నిమాపక శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మందు గుండు సామాగ్రి తయారీకి ఏ ఒక్కరికి అనుమతులు లేవని, ఎవరైనా తయారుచేసినట్లు తెలిస్తే సంబంధిత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అగ్నిమాపక నిరోధానికి ప్రతి నెల ఒక కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సేవలపై ప్రజలలో మంచి స్పందన కనిపించాలని, ఏదైనా డబ్బులు వసూలుకు పాల్పడినట్లు ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.పరిశ్రమలు, హాస్పిటల్స్, స్కూల్స్, పెట్రోల్ బంక్స్, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లో తదితర నిర్మాణాలకు అన్నింటికీ తప్పకుండా ఫైల్ సేఫ్టీ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ అంతా మంచి కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపల శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఏడు నియోజకవర్గాల సహాయ అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన ట్రస్ట్ కు రూ.1లక్ష 25 వేలు విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ శ్రీ ఒకుళ మాత నిత్య అన్నదాన టెస్ట్ కు బుధవారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఏలూరు రామచంద్రావుపేట కు చెందిన గుప్తా రవిచంద్ర అన్నపూర్ణ దంపతులు రూ.1లక్ష 25 వేలు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి విరాళాలను సమర్పించారు.ఆలయ ఏఈఓ నటరాజ్ బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి అభినందనలు తెలిపారు.

## పేకాట శిబిరాలపై దాడి : 9 మంది అరెస్ట్



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** చాట్రాయి మండలంలోని చనుబండ, ఆరుగొలను పేటలలో పేకాట శిబిరాలపై బుధవారం దాడులు నిర్వహించినట్లు ఎస్సై డి.రామకృష్ణ తెలిపారు.చనుబండలో అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 40,950 రూపాయలు,ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరుగొలను పేటలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 15,040 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసులను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేకాట కోడిపందాల సమాచారాన్ని ఎస్సై 94407 96455 నెంబర్ కు లేదా 112 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు.

## గ్రామంలో రీ సర్వే పూర్తి : తహసీల్దార్ ఫాజిల్



**పోదూరు, మేజర్ న్యూస్:** రావిపాడు గ్రామంలో రీ– సర్వే పూర్తయినట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం రావిపాడు గ్రామంలో బుధవారం రీ సర్వే పూర్తి చేసి పిదప పట్టాదారు పాస్ పుస్తకం ప్రింట్ చేయుటకు ముందుగా డేటా సరిచేసిన తరువాత డ్రాఫ్ట్ పట్టాదారు పాసుబుక్ పంపిణీ మరియు ఈకెవైసి చేయుటకు రైతులను కలిసి మాట్లాడారు.ఈకార్యక్రమంనకు నర్సాపూరం ఆర్ డి ఒ దాసి రాజు ముఖ్య అతిథిగా హాజరు అయ్యి రైతులతో కలిసి మాట్లాడారు. రావిపాడులో మొత్తం 576 ఖాతాలకు గాను సరిగా ఉన్న 357 డ్రాఫ్ట్ పాసుబుక్స్ పంపిణీ చేసి ఈ కె వైసీ చేయించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాన్ని తగ్గించేది హెల్మెట్ : ఎస్ఐ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మోటార్ సైకిల్ నడిపే వారు హెల్మెట్ పెట్టుకోకపోతే చలానా కట్టించడం పోలీసు లెక్క కానీ ఆ ఎస్ఐ హెల్మెట్ విలువేమిటో అవగాహన కల్పించి వాహనదారుడుతో అక్కడికక్కడే హెల్మెట్ కొనిపించి సురక్షిత ప్రయాణమార్గాన్ని చూపించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ ఎస్ఐ ఎవరో కాదు జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్. వి క్రాంతి కుమార్ బుధవారం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై మోటార్ సైకిళ్ల పై హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి వారికి భద్రతపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందనిహెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యతతో పాటు వ్యక్తిగత భద్రతకు కూడా అవసరమని చెప్పారు.చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారవచ్చని హేతువుపలికారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా ప్రమాణిత హెల్మెట్ ధరించాలని సూచించారు.

హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. అలాగే అక్కడికక్కడే హెల్మెట్ కొనిపించి తలకు ధరించి పంపించారు.జరిగిన విషయాన్ని చూసిన స్థానికులు ఎస్సై క్రాంతి కుమార్‌ను శభాష్ అంటూ కొనియాడుతున్నారు.

## సూర్య దినపత్రిక అంటేనే ‘ఓ బ్రాండ్’ : ఎంపీటీసీ నాలి శ్రీను



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సూర్య దినపత్రిక అప్పుడు ఇప్పుడు “ఒక బ్రాండ్” అని పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు, పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పి అంకంపాలెంలో “సూర్య నూతన క్యాలెండర్ – 2026 ను పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నాలి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాసే నిజమైన పత్రిక సూర్య దినపత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు ముద్రగడ చిన్నారావు,పోలవరం ఏఎంసి డైరెక్టర్ జమ్మి కృష్ణ,పైడిపాక సొసైటీ మాజీ అధ్యక్షులు మాగంటి ధర్మరాజు ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** జన సేనాని పవన్ కళ్యాణ్‌తో నే రాష్ట్ర భవిష్యత్ అని చింతలపూడి నియోజకవర్గ జన సేన పార్టీ కన్వీనర్ మేక ఈశ్వరయ్య అన్నారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి మండలంలోని మేడిశ ట్టివారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 30 కుటుంబాల వారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి,మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో జన సేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా చింత లపూడి నియోజకవర్గ ఇన్చార్జి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సమర్ధ వంత మైన నాయకుడుగా జన సేనాని పవన్ కళ్యాణ్ ను నమ్ముతున్నారని అన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు జనసేన, పవన్ కళ్యాణ్ వైపూ చూస్తుందని,నిబద్ధత, నిజాయితీ గల ఒకే ఒక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.రానున్న రోజుల్లో చింతలపూడి నియోజకవర్గంలో జన సేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని దానికి నిదర్శనమే జనసేన పార్టీలో వైసీపీ కి రాజీనామా చేసి జాయిన్ అవ్వడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల వాడకం పై అవగాహన



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** నరసాపురం మండలం లో లింగబోయినచర్ల, చేమకూర పాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన ఏ డి ఏ ప్రసాద్.రైతులకు ఎరువులు వాడకం పై అవగాహన కల్పించారు, అలాగే జింక్ లోప నివారణ కు చిలేటెడ్ జింక్ సల్ఫేట్ 400 గ్రా. మందును 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని తెలియ జేశారు,ఏ ఒ జ్యోషిల మాట్లాడుతూ రైతులందరూ రబీ ఈ పంట నమోదు చేయించుకోవాలని, ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో గుబ్బల వీరస్వామి, గుబ్బల మహేష్ కి కటకంశెట్టి నాగరాజు, కటకంశెట్టి సంజీవ రావు కటకం శెట్టి సుభాకర్, బర్రె మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.

# పేదవాడి సంక్షేమానికి నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్





**– కొల్లేరు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం**
**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**

**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్ :** పైడిచింతపాడు గ్రామంలో స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎటువంటి ఎన్నికలు లేకపోయినా అన్న నందమూరి తారకరామారావు పై ఉన్న ఎనలేని అభిమానంతో పైడి చింతపాడు గ్రామ టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంత అభినందనీయమని,నూటికి నూరు శాతం కొల్లేరు అంశంలో న్యాయం జరిగేలా మీ ప్రతినిధిగా తాను అం డగా ఉంటానని,కొల్లేరు అంశంలో కేంద్ర కమిటీలు వచ్చి పరిశీలిం చాయని, కొల్లేరు ప్రజల బాధలను గమనించారని,శాశ్వత పరిష్కారం కొల్లేరుకి త్వరలోనే రాబోతుందని తెలిపారు.తెలుగు జాతికి గర్వకారణ మైనటువంటి నాయకుడు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు అని, రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న నాయకుడు మన అన్న నందమూరి తారకరామారావు అని అన్నారు.. పేదవాడి సంక్షేమం కోసం సంస్కరణలు ప్రవేశపెట్టి తొలిసారిగా 35 రూపాయల ఫించన్తో సంక్షేమ కార్యక్రమాన్ని ఆనాడు ఆ మహనీయుడు ప్రారంభిస్తే ఈనాడు అది మరింతగా ఎదిగి ఎంతోమంది పేదలకు నెలకు 4వేల రూపాయలు వారి ఇంటి వద్దకు అందించేలా కొనసాగుతుంది అంటే ఆనాడు ఈ సంక్షేమ కార్యక్రమానికి నాంది పలికిన ఎన్టీ రామారావుకి ఆ ఘనత దక్కుతుందని అన్నారు, అదేవిధంగా బీసీలకు రాజ్యాధికారం కోసం బీసీల ప్రాధాన్యతను పెంచడానికి ఎంతగానో కృషి చేశారని అటువంటి మహనీయులను స్మరించుకుంటూ వారి విగ్రహాన్ని పైడి చింతపాడు గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ఆ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు కల్పించినందుకు గ్రామ పార్టీ నాయకులకు కూటమి నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లేరు సంఘం నాయకులు సైదు సత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రెసిడెం ట్ ముంగర పెద్దిరాజు, గ్రామ పార్టీ సభ్యులు, పెదవేగి మండల పార్టీ ప్రెసిడెంట్ ఈడుపుగంటి అనిల్, పెదపాడు పార్టీ ప్రెసిడెంట్ మరడాని రవి క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి, గుత్తా అనిల్, ప్రత్తికొల్ల లంక సర్పంచ్ మువ్వల అశోక్, ప్రత్తి కోళ్లలంక గ్రామ పెద్దలు, గుడివాకలంక గ్రామ పెద్దలు, యేసు రాజు, విజయవాడ కనకదుర్గ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలు మోరు శ్రావణి, జాలిపూడి సొసైటీ చైర్మన్ మోటే పల్లి పవన్, పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ , ఏలూరు పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి గుడిపూడి రేవతి, కో క్లస్టర్ ఇంచార్జ్ మోరు విజయ రామరాజు, ఉప సర్పంచ్ రేలంగి యోహాను సహా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.



## రైతులందరికీ పాస్ పుస్తకాలు

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం పాస్ పుస్తకాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించిందని ఆర్డీవో దాశరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం గొంది గ్రామంలో పలువురు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. దీనిలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులు ఏమైనా సరి చేసుకోవలసిందిగా జిల్లా ఉన్నతాధికారులకు, రైతులకు పలు అవకాశాలు కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, ఆర? సురేఖ, వీఆర్వో శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నియంత్రణకు కార్యాచరణ రూపొందించాలి





**– రోడ్డు భద్రత,ప్రమాదాల పై యువతకు,**
**విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీశీ అస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఎన్.హెచ్ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన భద్రత చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.ముందుగా జిల్లా రవాణా అధికారి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యల నివేదికను జిల్లా కలెక్టరకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నమోదైన రోడ్డు ప్రమాదాల గణాంకాలను నెలవారి సమీక్షించి, ప్రమాదాలకు గల కారణాలపై విస్తృతంగా చర్చించారు. 2025 సంవత్సరములో జిల్లాలో 520 రోడ్డు ప్రమాదాలలో 214 మంది మరణించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు జరగడంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ద్విచక్ర వాహనాల ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణమే సవరణ చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియమాల అమలును కఠినతరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం, సెల్ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్ల మలుపు ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించని వాహనం యజమానులపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలన్నారు. వాహనదారులు ఇష్టానుసారం రోడ్ల పక్కన వాహనాలు పార్కింగ్ చేయకుండా మార్కింగ్ చేసి ఆ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో రోడ్డు భద్రతా చర్యలను పాటించాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియంత్రణకు బాధ్యతగా మెలగాలని తెలిపారు.అనంతరం రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన తక్షణ చర్యలపై రవాణా శాఖ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితర అధికారులతో ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్ పీ భీమారావు, జిల్లా రవాణాశాఖ అధికారి కె ఎస్ ఎం వి కృష్ణారావు, భీమవరం డిఎస్ పి రఘువీర్ విష్ణు, నరసాపురం డిఎస్పి శ్రీ వేద, తాడేపల్లి గూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఇ.ఇ ఏ.శ్రీనివాసరావు, డి అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇటువంటి తప్పులకు తావు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు

**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**



**పెదపాడు ,మేజర్ న్యూస్ :** ఎటువంటి తప్పుఒప్పులకు ఆస్కారం లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో రైతులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామ సచివాలయం కార్యాలయంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో ఈ కెవైసి, పట్టాదార్ పాస్ పుస్తకాలలో మార్పులు, పొరపాటుగా ముద్రించిన వాటిని సరిచేసి రెవిన్యూ సిబ్బంది అందిస్తున్నారా ? లేదా ? అని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల జారీలో రైతులను రెవిన్యూ సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అనే విషయాన్నీ కూడా కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మీ భూమి.. మీ హక్కు కార్యక్రమం కింద పట్టాదార్ పాస్ పుస్తకంలో పొరపాట్లను సరిచేసి రాజముద్రతో రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. రైతులు తమ వివరాలను ఈ కెవైసి చేసుకుని, వారి పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఏమైనా పొరపాటు ముద్రణ ఉంటే వాటి వివరాలతో దరఖాస్తు చేస్తే వెంటనే వాటిని సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరుగుతుందని,రైతులందరూ ఈ ఆవాసకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పెదపాడు తహసిల్దార్ కృష్ణ జ్యోతి ఎంపీడీవో అమీలుజమ, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కు చేసి ఉన్న ఇన్నోవా కారు నుండి మంటలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు నగరంలోని గడియారపు స్తంభం పక్కనే ఉన్న సందులో ఏపీ 16 ఎఫ్ ఎల్ 34 78 అనే నెంబర్ గల ఇన్నోవా వాహనం చాలా రోజులుగా పార్క్ చేసింది. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఈ వాహనంలో మంటలు చెలరేగాయి స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.కారు ఇంజన్ భాగం పూర్తిగా దగ్ధమైంది.కారు యజమాని అందుబాటులో లేకపోవడంతో నష్టాన్ని ఇంకా పూర్తిగా అంచనా వేయలేదు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్



**కుకునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో నివసిస్తున్న గడిదేసి ముత్తయ్య ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది వింజరం పంచాయతీ సర్పంచ్ బరపటి వెంకటేశ్వర్లు గడిదేసి ముత్తయ్య కుటుంబానికి తనకు ఉన్నదాంట్లో సుమారు 3వేల రూపాయల నగదును వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకోవటం జరిగింది.ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రము ఖులు సర్పంచ్ని అభినందించడం జరిగింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామికి గోదావరి జలాలతో చక్రస్నానం




**ఉంగుటూరు, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు నారాయణపురం శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం చక్రస్నానంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ఈ ఉత్సవాలు చివరి రోజు భక్తుల రద్దీతో మరింత మహోన్నతంగా మారాయి.ఏలూరు ప్రధాన కాలువ గోదావరి జలాల్లో స్తానిక శివాలయం వద్ద కాలువ రేవు  పుష్కరిణి భక్తుల సందోహంతో నిండిపోయాయి.తొలుత స్వామివారికి పల్లకీ ఉత్సవం జరిగింది. శ్రీదేవి,భూదేవి సమేత మలయప్ప స్వామివారు,సుదర్శన చక్రత్తాళ్వార్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.పాలు, తేనె,కొబ్బరి నీళ్లు,పసుపు,గంధంతో స్వామివారికి స్నపనం చేయడంతో భక్తులు ఆ వేడుకను తిలకించారు.శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో ఆగమ సంప్రదాయం ప్రకారం పూజలు జరిగాయి.

వేదపండితుల సాయి పర్యవేక్షనలో ఉపనిషత్తు మంత్రాలు, పంచసూక్త పారాయణం, దివ్యప్రబంధ పఠనాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో మారుమోగింది. ఒక్కో క్రతువులో ప్రత్యేక పుష్పమాలలతో స్వామివారికి అలంకారం చేయడం భక్తులను ఆహ్లాదపరిచింది. బొమ్మి డి అనిల్, తవిటి నాయుడు, రాంబాబు, పీవీ సత్యనారాయణ, సూర్య , భీమేశ్వర రావు, దీక్ష దారులు క్రతువులో పాల్గొన్నారు. గ్రామస్తులు హాజరైన చక్ర స్నానం చేసి పునీతులయ్యారు.

# ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అవగాహన సదస్సు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి గోపాలపురంలో గల ఎన్నారై ఇన్స్టిట్యూట్ ఆఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సంయుక్త ఆధ్వర్యంలో టెక్నాలజీలో బుధవారం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన పరిశ్రమల కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంయుక్త ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అవగాహన సదస్సు అయిన పీపుల్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ను కెవిఐపి సి డైరెక్టర్ డా' ఎస్ గ్రీప్, కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు విద్యార్థులను జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీప్ మాట్లాడుతూ విద్యార్థులకు తయారీ రంగా కార్యకలాపాలకు రూ.50 లక్షలు, సేవా రంగా విభాగానికి రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణాలు మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఆలోచనల రూపకల్పనకై ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఆర్థిక సాయం అందించి,వారి  ఐడియాలను కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తారని అన్నారు.కళాశాల చైర్మన్ డా'వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి రూపకల్పనలో ముందంజలో ఉన్న ఎస్ఆర్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కూడా సఫలీకృతంమైంద ని అన్నారు.ఎన్నారై అలు మిని ఇప్పటికే అంకుర సంస్థలు ప్రారంభించి విజయవంతంగా నడుపు చున్నారని కళాశాల ప్రిన్సిప కళాశాల ప్రిన్సిపాల్ డా' సి.నాగ భాస్కర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిటిసి సెల్ ఎంటర్ పెన్యూర్షిప్ ప్రతినిధి విజయ్ కృష్ణ,జిఎం డిఐసి జిల్లా నీలాద్రి,డి సుబ్రహ్మణ్యం, కళాశాల ప్లేస్మెంట్ డైరెక్టర్ డా'ఎన్వి సురేంద్రబాబు,విద్యార్థిని,విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బీసీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**భీమవరం,మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, లక్ష్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు గునుపూడి రైతు బజార్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల, బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థినిలతో సమావేశమై వారితో అనేక విషయాలపై మాట్లాడుతూ సమాధానాలను తెలుసుకున్నారు. ఎలా చదువుతున్నారు, హాస్టల్ లో వసతి ఎలా ఉంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా, అందరికీ మంచాలు, దోమతెరలు ఉన్నాయా తదితర విషయాలపై ఆరా తీశారు. హాస్టల్లో వుండి ఇంజనీరింగ్ చదువుకుంటూ క్యాంపస్ ప్లేస్మెంట్ కు ఎంపికైన జోగి వినీత, హెప్సిబా, సుస్మిత  విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.  మీరు ఎలా ప్లేస్మెంట్స్ సాధించారో మీతో వసతి గృహంలో ఉంటున్న పాఠశాల విద్యార్థులకు వివరించాలని, వారితోనే స్వయంగా మాట్లాడించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి  మాట్లాడుతూ క్రమశిక్షణ, శ్రద్ధతో లక్ష్యంపై దృష్టి సారించాలని, అప్పుడే లక్ష్యాలను సాధించగలరన్నారు. అందరూ కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి ఉత్సాహం చూపించడం కన్నా సివిల్,ఎలక్ట్రానిక్స్, బిసిఎ వంటి కోర్ కోర్సులను చదవడం ద్వారా మంచి ప్రయోజనం ఉంటుందని వివరించారు. చదువుతోపాటు సమాజంపై అవగాహనతో స్వతహాగా జీవించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉత్తమంగా ఉంటుందని, కౌన్సిలర్స్ ను కూడా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందన్నారు.  ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మాత్రమే ప్రభుత్వం ఒకేషనల్ కోర్సులను 12 కోర్సులు నందు అందించడం జరుగుతుందని, ప్రస్తుతం తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు జరుగుచున్నయన్నారు.  వచ్చే విద్యా సంవత్సరంలో 6 నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులకు కూడా ఒకేషనల్ కోర్సులను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఒకేషనల్ కోర్సులు నందు శిక్షణ పొందిన విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఏమి చదవాలి అనే మీమాంస ఉండదని, ఒక చక్కటి దారి ఏర్పడుతుంది విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. అనంతరం వంటగదిని, ఆహార పదార్థాలను,  విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించి మంచాలు, దోమతెరలు, కిటికీలకు మెష్, తదితర వాటని పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ్ కుమారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆకుల సూరిబాబు, ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓలు సిహెచ్ భానుమణి, జి.శ్యామల, వసతి గృహం విద్యార్థులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విజిత్,ప్రశస్త ఎంపిక




**చాట్రాయి,మేజర్ న్యూస్,** మండలంలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయి ఆయా పాఠశాలలకు, మండలానికి తల్లిదండ్రులకు పేరు తెచ్చి పెట్టడం చాలా గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న కొత్తగూడెం గ్రామానికి చెందిన గాలంకి విజిత్ (నాలుగవ తరగతి), తుమ్మగూడెం గ్రామానికి చెందిన  పరిమి ప్రశస్త (రెండవ తరగతి) సత్తా చాటి చెప్పారని ఎంఈఓలు తెలిపారు. జోనల్ స్థాయిలో జరిగిన "లీప్ ఫర్ వర్డ్ మేకింగ్ ఇండియా" పోటీలలో ప్రతిభ చూపటంతో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇంగ్లీషు పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి చిన్నారులలో ప్రతిభను గుర్తించి తర్ఫీదు ఇచ్చిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిహెచ్ సుధీర్ బాబు, ఎస్ కిరణ్ కుమార్,ఏ వెంకట క్రాంతి కుమార్లను విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఎంఈవో 1 శ్రీనివాస్, ఎంఈఓ 2 ఏవివీఎస్ బ్రహ్మాచారి అభినందించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి జగన్ ఎంతో కృషి : వైసీపీ నేత రఘురామ్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ దివ్యాశీగుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కో ఆర్డినేటర్ మేడపాటి వీర వెంటక రాఘవేంద్ర రెడ్డి, వికలాంగుల నియోజకవర్గ అధ్యక్షులు పులిమి లక్ష్మణ రావు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైఎస్ఆర్సిపీ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడు ని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు. వడ్డి రఘురామ్ వాళ్ళతో కూర్చుని వికలాంగుల సమస్యలపై చర్చించారు.వడ్డి రఘురామ్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవారన్నారు. సదరన్ సర్టిఫికెట్ల జారీ, వికలాంగులకు పెన్షన్లు, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తూ వారికి ఉపాధి కల్పించేందుకు ప్రాధాన్యత అందించే వారన్నారు. వికలాంగుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసి వచ్చేలా కృషి చేస్తామన్నారు.మళ్ళీ వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారని ప్రతీ సమస్య పరిష్కారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## షేర్ కేర్ ఆధ్వర్యంలో పక్షవాతం బాలుడికి ఆర్థిక సహాయం



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** కామవరపుకోటకు చెందిన షేర్ కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల బాలుడు అబ్దుల్లా ఆసిఫ్కు ఆర్థిక సాయం అందజేశారు. ఆసిఫ్ మస్తిష్క పక్షవాతంతో బాధపడుతున్నాడు. పెద్ద తిరుపతిలో ఆసిఫ్ కు ఆపరేషన్ నిమిత్తం తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మానవతావది షేక్ ఇబ్రహీం షేర్ అండ్ కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ తమ్మిశెట్టి రత్నగిరి – శ్రీదేవి దృష్టికి తీసుకురావడంతో వారి ఆధ్వర్యంలో అమెరికాలో ఉన్న డాక్టర్ తమ్మిశెట్టి సాయిరాం – డాక్టర్ లలిత 7500,తమ్మిశెట్టి మోహన్ – కృష్ణకుమారి 3801, కొండపల్లి వెంకటరమణ – సంధ్య 3699, మొత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆసిఫ్ కుటుంబానికి అందజేశారు. మానవతా విలువలతో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ముందున్నా షేర్ కేర్ సంస్థను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ క్రియాశీలక సభ్యులు మల్ల రాజు మాస్టర్, షేక్ ఇబ్రహీం, ఖలీఫా, వంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కష్టంలో ఉన్నవారికి కొండంత భరోసా ఇవ్వడంలో సంతృప్తి





-- అది మాటల్లో చెప్పలేనిది : ఎమ్మెల్యే బడేటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కష్టంలో ఉన్న వారికి కొండంత భరోసా కల్పించడంలో కలిగే ఆత్మసంతృప్తి మాటల్లో చెప్పలేనిదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. తమ దాతృత్వంతో అవసరార్థులకు సాయం అందించాలని తాను ఇచ్చిన పిలుపుమేరకు గత 18 నెలల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కోటి రూపాయల వరకు దాతలు సాయం అందించినట్లు తెలిపారు. ఏలూరు అగ్రహారం లోని నగరగంటి ప్రభ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాన్సర్ బాధితులకు, కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం, ఆర్థిక భరోసా అందించే కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 మంది క్యాన్సర్, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధుల బాధితులకు లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని వర్గాలకు మేలు చేసేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయంతో పాటు పక్కవారికి సహాయం చేయాలన్న ఉన్నత లక్ష్యం ఉన్న వారిని కూడా చైతన్యవంతులను చేసి వారి ద్వారా కూడా అవసరార్థులకు సాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ విధంగా దాతల సహకారంతో గత 18 నెలల కాలంలో కోటి రూపాయలు వరకు కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక చేయూతనందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ తో బాధపడుతున్న వారికి దాతల సహకారంతో ఆపన్న హస్తం అందిస్తున్నట్లు చెప్పారు. ఒక దాతను చూసి మరో 10 మంది స్ఫూర్తి పొందితే ఎంతోమందికి సాయం అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.. తన తల్లి నగరగంటి సర్వలక్ష్మి జ్ఞాపకార్థం ప్రతియేటా సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నగరగంటి ప్రభాకర్ ను ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగరపార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, తవ్వా అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి



- ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్

**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** కోమటితిప్ప గ్రామంలో మెగా కన్స్ట్రక్షన్స్ వారిచే నిర్మించబడుతున్న ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్, ఓ హెచ్ ఎస్ ఆర్ పైపులైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగానే కోమటితిప్ప గ్రామంలో ఓ హెచ్ ఎస్ ఆర్ పైపులైన్ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి గ్రామ ప్రజలకు శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులపర్తి సూర్యనారాయణ, కొల్లాటి గోపికృష్ణ, సత్యనేని మోహన్రావు, బలం దాసు, కొల్లాటి ధనమూర్తి, రత్నం రాజు, వట్టిప్రోలు సతీష్‌తో పాటు జనసేన,టీడీపీ, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమానతలు లేని రాజ్య స్థాపకుడు ప్రపంచ మార్గదర్శి వి.ఐ లెనిన్



- సిపిఐ నేతలు డేగా ప్రభాకర్ ,మన్నవ కృష్ణ చైతన్య

**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో మార్క్సిస్టు మేధావి,సోషలిస్టు రాజ్య స్థాపకుడు వి.ఐ లెనిన్ 102 వ వర్ధంతి కార్యక్రమం ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపిన మహోన్నత వ్యక్తి మార్క్సిజాన్ని సామాజిక పరిస్థితులకు అన్వయించి సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించిన మార్క్సిస్టు మేధావి వి.ఐ లెనిన్ అని కొనియాడారు. 1917లో విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా అందరికీ సమాన అవకాశాలు,విద్యా, వైద్యం,ఉపాధి ప్రజలందరికీ ఒకే విధంగా అందిస్తూ భూతల స్వర్గంగా రష్యా దేశాన్ని మలచడంలో లెనిన్ అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహత్తర అక్టోబర్ విప్లవం ద్వారా ప్రపంచ దేశాలకు శ్రామిక వర్గం అధికారంలో సోషలిస్టు దేశ పరిపాలనను పరిచయం చేసిన గొప్ప వ్యక్తి వి.ఐ.లెనిన్ అని కొనియాడారు. కార్ల మార్క్స్,ఎంగిల్స్ రూపొందించిన కమ్యూనిజాన్ని ఆ దేశ పరిస్థితిలకు అనుగుణంగా మార్పు చేసి సోషలిస్టు రాజ్య స్థాపన జరిగిన తరువాత అనేక దేశాలలో కమ్యూనిజం స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాలు జరిగాయని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ 1847లో కార్ల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక రచిస్తే 1917లో ఆచరణలోకి తీసుకువచ్చి, జారు చక్రవర్తిపై ఉద్యమం చేసి ప్రపంచంలో మొదట సోషలిస్టు వ్యవస్థను స్థాపించిన మహనీయుడు వి.ఐ.లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి సుధారాణి,గొర్లి స్వాతి,మావూరి విజయ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, పుప్పాల కన్నబాబు, ఏరియా కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు,బళ్ల కనకదుర్గారావు, బుగ్గల ప్రభాకర్, బేతా శంకర్,కనకం జగన్మోహన్ రావు,పళ్ళెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బి చర్ల సొసైటీలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**నరసాపురం,మేజర్ న్యూస్ :** నరసాపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పరిధిలోని యల్.బి. చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత, అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎఫ్‌ఎల్సీ కౌన్సిలర్ ఎం బాలకృష్ణ విచ్చేసి మాట్లాడారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రూపే డెబిట్ కార్డు, మొబైల్ బ్యాంకింగ్ వినియోగంపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వంటి బీమా పథకాల ప్రయోజనాలను వివరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు బాగా పెరిగిపోయాయని, నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఖాతాదారులు అటువంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. సదస్సు అనంతరం, హాజరైన ఉత్తమ ఖాతాదారుడు కొండవీటి సూర్య చంద్రరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ పీబీ శ్రావణి, సూపర్వైజర్ ఎం. రామచంద్రరావు, సొసైటీ అధ్యక్షులు గుబ్బల వీరా స్వామి,డైరెక్టర్స్ పులపర్తి వీర వెంకట సత్యనారాయణ, చామాకూరి ఉషా రాణి,కార్యదర్శి కె. యేసు ప్రభు, బ్యాంకు సిబ్బంది కె. వెంకటేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నగరమ్మ అమ్మవారిని దర్శించుకున్న టిడిపి నేత రామరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణం 31వ వార్డు చినమామిడి పల్లిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ నగరమ్మ అమ్మ వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నగరమ్మ అమ్మ వారిని దర్శించుకున్న నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), 31వ వార్డు టిడిపి అధ్యక్షులు పాలూరి విఘ్నేశ్వర వరప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్ దుకాణాలపై విజిలెన్స్,తూనికలు కొలతల శాఖ అధికారుల దాడి



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరంలోని ఆర్ఆర్ పేట శ్రీనివాస థియేటర్ వీధిలో ఎమ్మార్పీలు లేకుండా సెల్ఫోన్ ఉపకరణాలు అమ్ముతున్న దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు,తూనికల కొలతల అధికారులు సంయుక్తంగా బుధవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో హిందుస్థాన్ మొబైల్స్,భవాని మొబైల్స్,నాని సెల్ఫ్ ప్లాజా మూడు దుకాణాలపై తూనికలు కొలతలు చట్టం ప్రకారం 9 కేసులు నమోదు చేశారు. ఈ దాడిలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సైలు రంజిత్ కుమార్, నాగరాజు సీతారాం, తూనికల కొలతల అధికారి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## బలుసులమ్మ జాతరకు
## ఎమ్మెల్యే బొలిశెట్టి కుటుంబం మొదటి విరాళం రూ.5లక్షల55వేలు 555





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్;** తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ జాతర మహోత్సవంలో నియోజకవర్గంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస?న్నారు.
బలుసులమ్మ అమ్మవారి జాతర లో భాగంగా బుధవారం 1వార్డు గణేష్ నగర్ వినాయకుని గుడి దగ్గర నుంచి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు,పసుపు, కుంకుమ, గాజులు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మార్చి 12న ప్రారంభమయ్యే అమ్మవారి జాతర నిమిత్తం ఎమ్మెల్యే కుటుంబం మొదటి విరాళంగా రూ.5,55,555 లను ప్రకటించి నగదును ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజి బాబు, కార్య నిర్వహణాధికారి బి.వి. చంద్రశేఖర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రజల ఇలవేల్పు బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో ఊరు సుభిక్షం గా ఉందని అన్నారు. వివాహాల సందర్భంలో అమ్మ వారికి పానకాలు సమర్పించటం తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు. 2014లో జాతర జరిపించామని మళ్ళీ ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకంగా ఉండాలని,ఎటువంటి అపవాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేవుడి సొమ్ము విషయంలో పవిత్రంగా ఉండాలని, వృధా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. బలుసులమ్మ ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి రూపకల్పన చేయాలని కోరారు. బలుసులమ్మ జాతర ప్రజలకు రెండో సంక్రాంతి కావాలని, నిర్వహణ కమిటీ ఆదిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబొలిశెట్టి రాజేష్, శ్రీరంగం అంజి, బివి చంద్రశేఖర్ సింహపురి జువెలరీ మహేష్ దాట్ల జగన్నాథరాజు, ఈవో పట్నాల రాంపండు, నీలం సురేష్,చవాకుల రమణ, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధించిన భర్తకు ఏడాది జైలు శిక్ష

**– విధించిన ఫస్ట్ అదనపు జ్యుడీ షియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఓ.అనూష**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** అదనపు కట్నం కోసం భార్యను శారీరక, మానసిక వేధింపులకు గురిచేసిన కేసులో నిందితుడైన భర్తకు ఒక సంవత్సరం కారాగార శిక్ష,జరిమానా విధిస్తూ నూజివీడు కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. – కేసు వివరాలు – కృష్ణా జిల్లా, బాపుల పాడు మండలం, కె.సీతారాంపురం గ్రామానికి చెందిన కొండ నాగేంద్ర ప్రసాద్?కు మోర్సపూడి గ్రామానికి చెందిన శివ నాగ దుర్గతో వివాహమైంది. వివాహమైన కొంత కాలం వరకు వీరి కాపురం సజావుగా సాగింది. అయితే, ముద్దాయి నాగేంద్ర ప్రసాద్ చెడు వ్యసనాలకు బానిసై, అదనపు కట్నం తీసుకురావాలని భార్యను శారీరకంగా, మానసిక వేధింపులకు గురి చేయడం ప్రారం భించాడు. దీంతో బాధి తురాలు నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్? లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై డి.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి, లోతైన విచారణ జరిపి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాను సారం, నూజివీడు డీఎస్పీ, రూరల్ సిఐ పర్య వేక్షణలో, నూజివీడు రూరల్ ఎస్సై సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, బలమైన సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టారు.ప్రాసిక్యూషన్ తరపున సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.ప్రసన్న తన వాదనలను వినిపించగా, ఫస్ట్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఓ.అనూష నిందితుడిపై నేరం రుజువు కావడంతో నిందితుడు కొండ నాగేంద్రప్రసాద్?కు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, జరిమానా రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# మానవత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పెదవేగి,మేజర్ న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమాజంలో అనేక రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని ముందూరు గ్రామ సర్పంచ్ పంది ప్రభావతి ,సొసైటీ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో గల పాత పంచాయతీ కార్యాలయం నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తడికలపూడి శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు, మానవతా సభ్యుల సహాయ సహకారాలతో పేద, ధనిక బేధాలు లేకుండా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు వివరించి ఉచిత వైద్యంతోపాటు, మందులను పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ పి గాంధీ, చైర్మన్ గంగాధర్ ప్రసాద్, వైస్ చైర్మన్ జె గుప్తా,తాళ్ళ గోకవరం గ్రామ సర్పంచ్ నెక్కలపూడి సురేష్ బాబు, మానవతా సభ్యులు జానకిరామ్, ఏ వెంకటేశ్వరరావు, వి శివ, తదితరులు పాల్గొన్నారు.

## కోకో కాంక్లేవ్ ఏర్పాటు పై ప్రాథమిక సమీక్ష

**– ఉద్యానశాఖ అడిషనల్ డైరెక్టర్ డా.హరినాద్ రెడ్డి**





**పెదవేగి, మేజర్ న్యూస్ :** ఈనెల 30, 31వ తేదీలలో రాష్ట్ర స్థాయి కోకో ప్రాసెసింగ్‌లో రైతులకు కొరకు నిర్వహించే అవగాహన సదస్సు నిర్వహణపై ఏర్పాట్లపై చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్‌లో బుధవారం ఉద్యానశాఖ అడిషనల్ డైరెక్టర్ డా. హరినాద్ రెడ్డి ప్రాథమిక సమావేశం నిర్వహించారు. ఏలూరులోని చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ లో ఈనెల 30, 31 రాష్ట్ర స్థాయి కోకో ప్రాసెసింగ్‌లో పెట్టుబడిదారులు మరియు రైతులకు ఆధునిక సాగు పద్దతులు, విలువ జోడింపు మరియు కోకో గింజల నాణ్యత ప్రమాణాలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 5 జిల్లాలు ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఎన్,టి.ఆర్. జిల్లాలు మరియు ఈ సమావేశములో వివిధ రాష్ట్రాల నుండి చాక్లెట్ తాయారు చేసే మిషినరి కంపెనీల స్టాల్స్ ఏర్పాట్లు కోకో పంట సాగుకు నాణ్యత ప్రమాణాలను పెంచుటకు కేరళ అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఉద్యాన యూనివర్సిటీ వెంకట రామన్నగూడెం, (సి పి సి ఆర్ ఐ) కాసర్ గార్డ్ , రీజనల్ స్టేషన్ విట్టల్, క్యాంపుకో , నెష్టం నుండి శాస్త్రవేత్తలను, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు మరియు కోకో రైతులు హాజరు కావటానికి చర్యలు తీసుకోవాలని హరినాద్ రెడ్డి చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ విద్య శంకర్, (ఏపిఎంఐపి) ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్.రామమోహన్, జిల్లా ఉద్యాన అధికారి సాజా నాయక్, , (ఎం ఐ డి హెచ్) డిప్యూటీ డైరెక్టర్ జి.ప్రభాకర్ రావు, ఉద్యాన సహాయ సంచాలకులు కె.సంతోష్ మరియు జిల్లా ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

# 29న జాతర నేపథ్యంలో వీర వనితలకు జేజేలు కార్యక్రమం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, ఆధ్వర్యంలో ఏలూరు అమ్మవార్ల జాతర నేపథ్యంలో వీర వనితలకు జేజేలు కార్యక్రమం జనవరి 29 తేదీన ప్రదర్శన, కళా ప్రదర్శనలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు పిలుపు ఇచ్చారు. సమావేశానికి మేతర అజయ్ బాబు స్వాగతం పలికారు. అమీనా పేటలో ఉన్న సురేష్ చంద్ర బహుగుణ స్కూల్ లో సన్నాహక సమావేశం ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. వివిధ, సంఘాలు, సంస్థలు,కవులు, కళాకారులు విద్యార్థులను కలిపి ఏలూరు జాతర సందర్భంలో కార్యక్రమం గురించి వివరాలు చెప్పారు.సమావేశంలోహేలాపురి బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరులో గంగానమ్మ, అమ్మ వార్ల జాతర 100 రోజులు పాటు జాతర జరుపుతూ మహిళలను గౌరవిస్తున్న సంప్రదాయం పిల్లలు, అందరిలో పెంచడానికి ఒక ప్రయత్నం 29వ తేదీన ఏర్పాటు చేస్తున్నాం అని అంటూ అందరూ పాల్గొనాలని కోరారు. 29వ తేదీన ఉదయం 9.30 కు ఏలూరు నగరానికి చెందిన విద్యార్థులు, కళాకారులు, వివిధ సంస్థలు కు చెందిన వారితో సురేష్ చంద్ర బహుగుణ స్కూల్ నుండి ఫైర్ స్టేషన్ వరకు ప్రదర్శన అనంతరం స్కూల్ కల్యాణ మండపంలో మహిళా మణులపై పాటలు, పద్యాలు, కోలాటాలు, జానపద,బృంద నృత్యం ప్రదర్శన లు,సభ జరుపుటకు సమావేశం నిర్ణయం తీసుకుంది. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి డా. దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ,ఝాన్సీ లక్ష్మి బాయి, కెప్టెన్ లక్ష్మి సెహగల్ ,సావిత్రి బాయి పూల లే ,శకుంతలా దేవి,మేరీ క్యూరీ,అన్నే అనసూయ,మదర్ తెరెస్సా,రాణి చెన్నమ్మ, హెల్లెన్ కెల్లర్,మల్లు స్వరాజ్యం,గౌరీ లంకేశ్ ,మల్లాది సుబ్బమ్మ,ఫాతిమా షేక్,మాగంటి



అన్నపూర్ణదేవి ,చిట్యాల ఐలమ్మ ,డాక్షాయని వెల్లయుధన్‌ల ఫోటోలతో ర్యాలీ పెట్టి.. బాలోత్సవానికి వచ్చిన కోలాటం, నృత్య బృందాలు, పాటలు, బృందగానం ఏకపాత్రలకు సంబంధించిన పిల్లలను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రయత్నం చేస్తాము అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం గురించి బ్రోచర్, ప్రచార ఫ్లెక్సీ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపా ల్ వి. స్రవంతి మాట్లాడుతూ మహిళాటీచర్లుతో కూడిన సురేష్ చంద్ర స్కూల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు పూనుకోవడం సంతోషం కలిగించింది అన్నారు. ముగింపులో టీచర్ శ్రీదేవి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన వల్లకవి శ్రీనివాసరావు, వై నిర్మల,జి నాయుడు బాబు,కె.శ్రీనివాసరావు,ఎస్ కస్తూరి రావ్, చంద్రబాబు,స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.